ప్రజాశక్తి

సోమవారం 4 డిసెంబర్ 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

మిచౌంగ్‌తో కర్షకుల కలవరం

- వరి, పత్తి పంటలకు నష్టం జరిగే అవకాశం
- బాపట్ల వద్ద తీరం దాటుతుందని అంచనా
- అధికారయంత్రాంగం అప్రమత్తం
- నేడు పాఠశాలలకు శెలవు... స్పందన రద్దు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుపానుగా మారడంతో సోమవారం నుంచి మూడు రోజులపాటు గుంటూరు, పల్నాడు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయన్న సమాచారంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. మిచాంగ్ తుపాను ప్రభావం తీవ్రంగా ఉంటుందని భావిస్తున్నారు. ఆదివారం రాత్రి 10 గంటలకు అందిన సమాచారం ప్రకారం సోమవారం సాయంత్రం తరువాత కావలి-మచిలీపట్నం వద్ద తుపాను తీరం దాటితే ఉమ్మడి గుంటూరు జిల్లాలో తీవ్ర ప్రభావం ఉంటుందని అంచనా వేస్తున్నారు. దీంతో అధికారులు ముందస్తుగా పాఠశాలలకు సోమవారం శెలవు ప్రకటించారు. గుంటూరు జిల్లాలో కలెక్టరేట్, పోలీసు, గుంటూరు కార్పొరేషన్‌లో స్పందన కార్యక్రమాన్ని రద్దు చేశారు. మరో వైపున తుపాను వల్ల పంటలకు అపార నష్టం ఉంటుందని భావిస్తున్నారు. డెల్టాలో సాగు చేసిన 5 లక్షల ఎకరాల్లోని వరి ఎక్కువగా కోతలకు సిద్ధంగా ఉంది. కొన్ని గ్రామాల్లో కోసి వరి పనలపై ఉంచారు. దీంతో భారీ వర్షం,ఈదురుగాలులు సంభవిస్తే వరికి బాగా నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళనలో ఉన్నారు. అలాగే పత్తి పైరుకు రెండో తీయడానికి సిద్ధంగా ఉంది. పూత, కాయ రాలిపోవడం, తీయడానికి సిద్ధంగా ఉన్న పత్తి నేలపాలవుతుందని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. తుపాను ప్రభావం తీవ్రత వల్ల వివిధ శాఖల అధికారులను అప్రమత్తం చేసినట్లు జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి తెలిపారు. బాపట్ల వద్ద తీరం దాటితే నష్టం మరింత ఎక్కువగా ఉంటుందని తెలియడంతో వివిధ శాఖల అధికారులను ఆయా కేంద్రాల్లోనే ఉండి ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు అవసరం అయితే తప్ప సోమ, మంగళవారాల్లో బయటకు రావద్దని కోరారు. తుపాను తీవ్రత పెరిగి సోమవారం సాయంత్రం నుంచి గరిష్టంగా గంటకు 80-90 కి.మీ వేగంతో 100 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అంచనా వేస్తున్నారు. గాలులకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గకుండా, ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు కింది స్థాయి అధికారులను ఆదేశించారు. మిచాంగ్ తుఫాన్ తీవ్రత దృష్ట్యా నిజాంపట్నం హార్బర్ లోనే మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మత్స్యకారులు ఎవరు సముద్రంలోనే వేటకు వెళ్లకూడదని మత్స్యశాఖ అధికారులు సూచించారు. మత్స్యకారులందరూ తమ బోట్లను వలను సురక్షిత ప్రాంతాలలో భద్రపరుచుకోవాలని తెలియజేశారు. మిచాంగ్ తుఫాన్ కారణంగా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి ఆరీఫ్ హఫీజ్ తెలిపారు. పోలీసు అధికారులు , సిబ్బంది అందుబాటులో ఉండే లాగా అప్రమత్తంగా ఉండాలని గుంటూరు జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ అధికారులను ఆదేశించారు.పోలీసు అధికారులు నది పరివాహక ప్రాంతంలో ముఖ్యంగా తూళ్లూరు సబ్ డివిజన్, తెనాలి సబ్ డివిజన్ పరిధిలోని గ్రామాలలో పర్యటిస్తూ, పరిస్థితులను ప్రజలకు అవగాహన

పొన్నూరు మండలంలో నేలవాలిన కోతకొచ్చిన వరి

2లో

సమావేశంలో మాట్లాడుతున్న వి కృష్ణయ్య

బిజెపి విధానాలతో రైతులకు పెనుముప్పు

విస్తృత సమావేశంలో రాష్ట్ర నాయకులు వి కృష్ణయ్య

రైతు సమస్యల పరిష్కారానికి 11న కలెక్టరేట్ వద్ద ధర్నాకు పిలుపు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా అప్పచెప్పే బిజెపి విధానాలకు వ్యతిరేకంగా రైతులందరూ ఉద్యమించాలని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య అన్నారు. ఆదివారం ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం కేబీ భవన్ లో రైతాంగ సమస్యలపై విస్తృత సమావేశం ఎపి రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకర్ అధ్యక్షతన సమావేశం పలు తీర్మానాలు ఆమెదించింది. గుంటూరు ఛానల్‌కు నిధులు కేటాయించి పనులు పూర్తిచేయాలని, రాజధాని రైతులకు కౌలు చెల్లించాలని, పెదవడ్లపూడి హై లెవెల్ ఛానల్ పనులు పూర్తి చేయాలని, పాడి రైతులకు పాలకు లీటర్‌కి 4రూపాయలు చెల్లించాలని, నాగార్జున సాగర్ నీటిని విడుదల చేయాలని తదితర డిమాండ్లను సమావేశం తీర్మానించింది. విస్తృత సమావేశంలో కృష్ణయ్య మాట్లాడుతు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతులు పోరాడి, విజయం సాధించినప్పటికీ, నరేంద్ర మోడీ ప్రభుత్వం దొడ్డిదారిన నల్ల చట్టాలను అమలు చేసేందుకు పూనుకుందన్నారు. రైతులందరూ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే మోడీ విధానాలను తిప్పి కొట్టాలని అని తెలిపారు. రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలన్నారు. జిల్లాలోని గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించాలని, ఛానల్ పనులకు

2లో

సాగర్ కుడి కాలువ గేట్లు మూసివేత

ప్రజాశక్తి-విజయపురిసౌత్

గత నెల 30 సాగర్ గేట్లను తమ అధీనంలోకి తీసుకుని క్రస్టుగేట్ల ద్వారా కేవలం 9 వేల క్యూసెక్కులు మాత్రం దిగువకు విడుదల చేశారు.నీటి విడుదలను శనివారం రాత్రి పొద్దుపోయిన తరువాత నిలిపివేయగా ఆదివారం గేట్లను పూర్తిగా మూసివేశారు. రాష్ట్ర పోలీస్ బలగాలు సాగర్ డ్యాం 13వ గేటు వద్ద కంచవేసి ఈ ప్రాంతాన్ని తమ ఆధీనంలో తీసుకొని కుడి కాలువ నుంచి నీటిని విడుదల చేశారు. ఈ అంశంపై పెద్ద ఎత్తున వివాదం చెలరేగగా కేంద్రం జోక్యం చేసుకుని ఈనెల 6వ తేదీన రెండు తెలుగు రాష్ట్రాల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసింది. ఈనేపథ్యంలో నీటి విడుదలను నిలిపివేశారు. రెండు రాష్ట్రాల పోలీసుల మధ్య ఘర్షణ జరగకుండా సిఆర్పిఎఫ్ భద్రతా దళాలను నాగార్జునసాగర్ డ్యాం అధీనంలోకి తీసుకోవాలని కేంద్రం ఆదేశించింది. ప్రస్తుతం సిఆర్‌పిఎఫ్ దళాలు పహారా కాస్తున్నాయి.

జిఎంసిలో మిచౌంగ్ తపాను కంట్రోల్ రూమ్

7లో

సురక్ష సేవలు కొనసాగుతాయి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రావణ్‌బాబు

8లో

2లో

తెలంగాణాలో కాంగ్రెస్ విజయంతో గుంటూరులో బాణాసంచా కాలుస్తున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు

కాంగ్రెస్ సంబరాలు

చేబ్రోలులో

పెదనందిపాడులో

మంగళగిరిలో

స్పెషల్ క్యాంపుల్లో పరిశీలన

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 లో భాగంగా మంగళగిరి అర్బన్ పరిధి లోని అన్ని పోలింగ్ కేంద్రాలను స్పెషల్ క్యాంపు "రెండవ రోజు" లో భాగంగా ఆదివారం ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎ .లక్ష్మి కుమారి, అసిస్టెంట్ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ,అడిషనల్ కమిషనర్ కె హేమ మాలిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇ అర్ ఓ ఏ లక్ష్మీ కుమారి మాట్లాడుతూ కొత్త ఓటర్ల జాబితాలో ఓటర్లు తమ పేరు ఉందో లేదో చూసుకోవచ్చునని ఏవైనా తప్పులు ఉన్నప్పటికీ సరి చేసుకోవాలని కోరారు. కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం 6, ఓట్ల తొలగింపు కోసం ఫారం 7 ఓటరు జాబితాలో మార్పు చేర్పులు, సవరణల కోసం ఫారం 8 లను సమర్పించాలని కోరారు. కార్యక్రమం లో సంబంధిత బి ఎల్వో లు సూపర్వైజర్ లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు :రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పెదనందిపాడు మండలంలోని ఓట్ల నమోదు కేంద్రాల వద్ద ఆకస్మిక తనిఖీను తహశీల్దార్ షేక్ మహబూబ్ సుభాని నిర్వహించారు. బిఎల్వోల పనితీరును పరిశీలించారు. ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పుల ను పగడ్బందీగా నమోదు చేయాలని వారికి సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు :ఆదివారం పోలింగ్ స్టేషన్ల ప్రత్యేక క్యాంపు నిర్వహణ లను వేజెండ్ల గ్రామంలోని పోలింగ్ స్టేషన్ 101 సందర్శించి పరిశీలించడం జరిగిందని తెలిపిన తహసిల్దార్ కె వి గోపాలకృష్ణ తెలిపారు. వేజండ్ల పీఎస్ 101ని తనిఖీ చేయటం జరిగిందని తెలిపారు. బి ఎల్ ఓ డి. సాంబశివరావు, పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక ప్రచార రోజున ఎటువంటి అనుమతి లేకుండా గైర్హాజరయ్యారయ్యారని, వారిని సస్పెన్షకుసిఫార్సు చేయడమైనదని తహశీల్దార్ తెలిపారు.

శైవ క్షేత్రాల్లో కార్తీకమాసం సందడి

ప్రజాశక్తి,పెదకాకాని రూరల్ : కార్తీకమాసము సందర్భంగా పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానములో యాత్రికులు వేకువ జామున నుండే దీపారాధనలు నిర్వహించినారు. యాత్రికులకు అసౌకర్యములు కలుగకుండ ఆలయ అధికారులు, పాలకమండలి వారు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన క్యూ లైనులు ద్వారా భక్తులకు స్వామి వారి దర్శనము తర్వితగతిన అయ్యే విధముగా చేశారు. ఆలయ సహాయ కమిషనరు యన్. శ్రీనివాసరెడ్డి, పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు ఏర్పాట్లను పర్యవేక్షించినారు పోలీసు, ఫైర్, వైద్యశాఖ, పంచాయతీ శాఖ సహకారములు అందించినారు. పెదకాకాని పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసరు సురేష్ బాబు శాంతి భద్రతలను పర్యవేక్షించి ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

మిర్చిలో నల్లతామర నివారణకు కృషి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మిర్చి పంట దిగుబడికి ప్రతిబంధకంగా మారిన నల్లతామర నివారణకు నాణ్యమైన మందులను ఉత్పత్తి చేస్తున్నట్టు ధనూకా గ్రూప్స్ చైర్మన్ ఆర్ జి అగర్వాల్ తెలిపారు. గుంటూరులో ఆదివారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ అగ్రికం ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 35 పురుగుమందుల తయారీదారులకు ప్రాతినిధ్యం వహిస్తున్న తమ సంస్థ మిర్చి పంటకు ప్రతిబంధంగా మారిన నల్లతామర వంటి పురుగుదలను నిరోధించేందుకు నాణ్యమైన ఉత్పత్తులను మార్కెట్‌లోకి తీసుకువస్తున్నట్టు తెలిపారు. మిర్చి రైతులు గత కొంత కాలంగా తామర తెగులు నివారణకు పలు ప్రయోగాలు చేసినా పూర్తిగా నివారణ జరగలేదన్నారు. అందువల్ల పూర్తి స్థాయిలో నివారించే ఉత్పత్తులను తీసుకువచ్చినట్టు వివరించారు. అధిక నాణ్యత గల వ్యవసాయ రసాయనాలను ఉపయోగించడం, జీఎస్టీ బిల్లుతో మాత్రమే కొనుగోలు చేయడం వలన కలిగే ప్రయోజనాలను రైతులకు అవగాహన కల్పించేందుకు అగ్రి కెమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఐదు మొబైల్ వ్యాన్లను ఏర్పాటు చేసినట్టు రైతులకు నాణ్యమైన అసలైన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం , పురుగుమందుల వినియోగం, పంట దిగుబడి పెంచడంపై అవగాహన కల్పించేందుకు జాగో కిసాన్ జాగోలో భాగంగా ఐదు మొబైల్ వ్యాన్లను ఏర్పాటు చేశామన్నారు. రైతుల ఆదాయాన్ని, వ్యవసాయ ఉత్పత్తులను పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. నీటిపారుదల సౌకర్యాల విస్తరణ వలన పంటల విస్తీర్ణం పెరిగిందని చెప్పారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు రసాయనాల కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులను అసాంఘిక డీలర్లు, నకిలీ బయో పెస్టిసైడ్స్‌ను సరఫరా చేస్తున్నారని వీరి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. డి జి ఎం లు పరశురాం, రమణ, నేషనల్ సేల్స్ హెడ్ అభిషేక్ ధనుకా, జిఎం షేక్ హుస్సేన్ వలి పాల్గొన్నారు.

మిచౌంగ్‌తో కర్షకుల కలవరం

(మొదటిపేజీ తరువాయి)

కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు అదే విధంగా జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అధికారులు సిబ్బంది సరియైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కోరారు.రెవెన్యూ, మున్సిపల్/గ్రామ పంచాయతీ అధికారులు,విద్యుత్ సరఫరా కరెంట్ తీగలు, హై వే రోడ్ మీద నీటి పారుదల మొదలైన విషయాలలో అయా అధికారులతో సమన్వయం చేసుకుంటూ, ప్రజల సహాయార్థం, సహాయక చర్యల కోసం పోలీసు సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలన్నారు. వాగులు, వంకలు, చెరువులు, జలాశయాలు మరియు లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేస్తూ, సురక్షిత ప్రాంతాలకు తరలింపు, నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. తుఫాన్ కారణంగా వచ్చే గాలుల కారణంగా ప్రజలకు, ప్రజా రవాణా వ్యవస్థకు ఇబ్బంది కలగకుండా చూడాలి. రోడ్లపై విరిగిన చెట్లను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

నేడు పాఠశాలలకు సెలవు

ప్రజాశక్తి-గుంటూరు:బంగాళా ఖాతంలో ఏర్పడిన తీవ్ర తుపాను కారణంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం పిల్లల భద్రత దృష్ట్యా అన్ని యాజమాన్యాల పాఠశాలలకూ సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు మేనేజ్‌మెంట్స్ ఇతర అన్ని యాజమాన్యాల ఆధ్వర్యంలోని పాఠశాలలూ విద్యార్థులకు సెలువు అమలు చేయాలని పేర్కొన్నారు. ఉప విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

వరి రైతు లకు ముంచి ఉన్న ముప్పు

ప్రజాశక్తి పొన్నూరు రూరల్ :తుఫాను పొంచి ఉన్న నేపథ్యంలో ఆదివారం నుండి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ హెచ్చరికలు రైతుల గుండెలలో రైళ్ల పరిగెత్తుతున్నాయి. జల్లులు మొదలు కావడంతో రైతులు పంటలను కాపాడు కునేందుకు కష్టపడుతున్నారు. నిన్నటి వరకు తీవ్ర వర్షాభావం సాగునీటి ఎద్దడితో ఇబ్బంది పడిన రైతులు ప్రస్తుతం తుపాను రైతులను కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. ఎకరానికి 35 బస్తాలు అయ్యేవి 20 బస్తాలు అవుతాయో లేవో అని బాధపడుతున్నారు. నేలకు ఒరిగిన వరి పంట కోయటానికి యంత్రం పెడితే 2వేలు ఉన్న కోత మిషన్ 3వేల వరకు డిమాండ్ చేస్తున్నారు.

కాంగ్రెస్ సంబరాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తెలంగాణలో కాంగ్రెస్ ఘన విజయం సాధించడం ద్వారా దేశ రాజకీయాల్లో పెనుమార్పులకు దారితీస్తుందని పిసిసి వర్కింగ్ ప్రెసిండెంట్ షేక్ మస్తాన్ వలి అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ పాత గుంటూరు నుంచి సంగండి గుంట, మార్కెట్ సెంటర్ మీదుగా కాంగ్రెస్ కార్యాలయం వరకు ర్యాలీ జరిగింది. అనంతరం బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. తెలంగాణలో దొరల పాలనకు అంతం పలికి కాంగ్రెస్ విజయం కోసం కృషి చేసిన నాయకులందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, నగర అధ్యక్షులు ఉస్మాన్, మాజీ ఉడా అధ్యక్షులు వణుకూరి శ్రీనివాసరెడ్డి, ఎన్ఎస్‌యుఐ నాయకులు కరీం తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు నగరంలోని వివిధ ప్రాంతాల్లో బాణాసంచా కాల్చి కార్యకర్తలు సంబంరాలు చేసుకున్నారు.

పోస్టర్ విడుదల చేస్తున్న నిర్వాహకులు

17న రాష్ట్రస్థాయి డాన్సు పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ఎపిడాన్స్, కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలోఈనెల 17న రాష్ట్రస్థాయి డాన్స్ పోటీలు నిర్వహిస్తున్నట్టు సంస్థ అధ్యక్షులు వై.కళ్యాణ్ తెలిపారు. బృందావన్ గార్డెన్స్‌లో సంస్థ కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. ఈపోటీలు వెస్ట్రన్, క్లాసిక్ ,ఫోక్ డాన్సులలో ఉంటాయని తెలిపారు. సబ్‌జూనియర్స్, జూనియర్స్ సీనియర్స్ విభాగాల్లో పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన వారు ఈనెల 9వ తేదీలోగా 88975 08897 నంబరుకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఔత్సాహిక కళాకారులను ప్రోత్సహించేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. తమ నిరంతరం కళాకారులను ప్రోత్సహించేందుకు పలు ప్రదర్శనలు నిర్వహిస్తుందన్నారు.ఈనెల 17న జరిగే కార్యక్రమానికి డాక్టర్ రాయపాటి మమత, సక్కు మాధవి ముఖ్యఅతిధులుగా హాజరు అయి బహుమతి ప్రదానం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పి.అరుణకుమార్, జాయింట్ సెక్రటరీ వై.దుర్గారావు, ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్ పాల్గొన్నారు

బిజెపి విధానాలతో రైతులకు పెనుముప్పు

(మొదటిపేజీ తరువాయి)

నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెదవడ్లపూడి హై లెవెల్ ఛానల్ 80శాతం పనులు మాత్రమే పూర్తి అయిందని అన్నారు. మిగతా ఛానల్ పనులు కూడా పూర్తి చేసి, 25 వేల ఎకరాలకు సాగు నీరు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. రైతు సంఘం గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలను అమలు చేస్తుందని అన్నారు. విద్యుత్ చట్ట సంస్కరణ తీసుకువచ్చి, రైతుల వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్లు బిగించే ప్రక్రియను మొదలు పెట్టడం సరైన పద్ధతి కాదు అన్నారు. స్మార్ట్ మీటర్ల ప్రక్రియను రైతులు వ్యతిరేకించాలన్నారు. ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గుంటూరు ఛానల్ కు నిధులు కేటాయిస్తామని మాట తప్పారని అన్నారు. జిల్లాలోని పత్తి, మిర్చి, వరి ధాన్యాలకు గిట్టుబాటు ధర కల్పించి, ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో వేలాది మంది పాల రైతులు పాడిపై ఆధారపడి ఉన్నారని అన్నారు. పాల రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా స్థానిక రైతాంగ సమస్యలను పరిష్కరించాలని ఈనెల 11వ తేదీన గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని, ఈ ధర్నాలో రైతులందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర నాయకురాలు వల్లూరి భారతి, రైతు సంఘం జిల్లా నాయకులు మోదుగుల శ్రీనివాసరెడ్డి, కాజా వెంకటేశ్వరరావు, ఎస్.కె ఎర్ర పీరు, ములక శివ సాంబిరెడ్డి, వీరస్వామి, సదాశివరావు, రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ఫోటో1 రైట్ అప్... మతుడు మూకిరి సురేష్..

ప్రజాశక్తి-నకరికల్లు

ఆర్టీసీ బస్సును ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం చల్లగుండ్ల గ్రామానికి చెందిన మూకిరి సురేష్ 19సం. తనకు వరుసకు చిన్నమ్మ మేడా .మేఘనను నవోదయ ఎంట్రన్స్ పరీక్ష రాయించేందుకు నరసరావుపేట కు ద్విచక్ర వాహనంపై బయలుదేరగా దేచవరం మిద్దె వద్ద ద్విచక్ర వాహనాన్ని అదుపు చేయలేక నరసరావుపేట నుండి పిడుగురాళ్ల వెళుతున్న బస్సును ఢీకొట్టాడు. క్షతగాత్రులు ఇద్దరిని 108లో నరసరావుపేటలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. అప్పటికే సురేష్ చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుని తల్లి కుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రజాశక్తి - చేబ్రోలు

కొత్తరెడ్డిపాలెంలో డిసెంబర్ ఒకటవ తేదీన కరెంట్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైన ఘటనలో బాధితులను ఆదివారం జనసేన మండల అధ్యక్షులు చందు శ్రీరాములు ఆధ్వర్యంలో నాయకులు పరామర్శించారు. ఆ కుటుంబానికి భరోసా ఇచ్చి ధైర్యం చెప్పారు. జనసేన రాష్ట్ర కార్యదర్శి, పొన్నూరు నియోజకవర్గం మార్కండేయ బాబు, బాధిత కుటుంబము పరిస్థితిని తెలుసుకుని పరామర్శించి తక్షణ ఆర్థిక సాయం రూ. 5000, 25 కేజీల బియ్యం ,వంట సరుకులు అందించారు. అనంతరం మార్కండేయ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రమాద ఘటనలో ఇల్లు కాలిపోయిన బాధిత కుటుంబాన్ని వెంటనే నష్ట పరిహారం అందించి అన్ని విధాలుగా ఆదుకోవాలి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చేబ్రోలు జనసేన మండల అధ్యక్షులు చందు శ్రీరాములు , ఉపాధ్యక్షులు నారిశెట్టి కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి మేకల రామయ్య ,సునీల్, తాళ్లూరి మరియాదాసు, తాళ్లూరి సుబ్బయ్య ,గ్రామ నాయకులు ప్రతాప్, సుజిత్, జనసేన పార్టీ మండల గ్రామ నాయకులు, జనసైనికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయంతో సంబరాలు

ప్రజాశక్తి మంగళగిరి

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సాధించినందుకు గాను ఆదివారం రాత్రి మంగళగిరి పట్టణంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాయి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మంగళగిరి పట్టణంలోని వివిధ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేశారు.కాగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి షేక్ సలీం ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ నాయకులు ఆర్.హనుమంతరావు, కె.కృష్ణ చౌదరి, జి.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెదకాకాని రూరల్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనాన్ని ఎగురవేయడాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్,సిపిఐ ఆధ్వర్యంలో పెదకాకాని సెంటర్లో బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంతేటి ఎలమందరావు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో మార్పు ప్రారంభమైందని దానికి నాంది తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలవడమేనని అన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎండ గడుతూ తెలంగాణ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు ప్రజలు దొరల నియంతృత్వాన్ని ధిక్కరించి తీర్పు చెప్పడం జరిగిందని కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సందీప్ టిడిపి నాయకులు సత్యనారాయణ, భాస్కరరావు మాజీ సర్పంచ్ చిన్న పోలిరెడ్డి,మొయిద్దీన్ భాష, నాగమల్లేశ్వర రావు కుమారి అగస్టిన్ ,మహేష్ బాబు,రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన నేపథ్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నేతలు బాణసంచాను కాల్చి ఆనందం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చుక్క చంద్రపాల్ మాట్లాడుతు 10 ఏళ్ళ దొరల పాలనకు చెక్ పెడుతూ ప్రజలు ఒక నూతన అధ్యాయానికి స్వాగతం పలుకుతూ కాంగ్రెస్కు పట్టం కట్టటం అభినందనీయం అన్నారు. ఇది ప్రజవిజయం ఓట్లు వేసి కాంగ్రెస్ను విజయానికి కషి చేసిన తెలంగాణ ప్రజలందరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద కార్యకర్తలు బాణసంచ పేల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు . కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞాన్ రాజ్ పాల్ , కొత్త లక్ష్మయ్య , పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎం వేదాద్రి , షేక్ జలీల్ , రామకృష్ణ , కోట ఆనంద్ , శంకర్ , ఖన్నా , జెట్టి శేఖర్ , ఆరీఫ్ , హైదర్ ఆలీ తదితరులు పాల్గొన్నారు .

ప్రజాశక్తి-తాడికొండ

మండలంని బేజాతపురం గ్రామంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా తాడికొండ మండల పార్టీ ప్రెసిడెంట్ షేక్ లేయాకత్ అలీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరిపారు మిఠాయిలు పంచి ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్ అలిమ్, షేక్ జాన్ సైదా, షాదుల్లా, రైమాన్, అస్మాతలి, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విజయపురిసౌత్ : మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఇదే ఉత్సాహంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగించడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జివి సత్యనారాయణ, చిమాటా వెంకటేస్వర్లు, షైక్ బాబీ, వంగపాటి నాగరాజు, ఫుల్లారెడ్డి, నాయక్,ఏసు, రాగిడి బాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మేడికొండూరు : మండలం లోని పేరేచర్ల జంక్షన్లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. తాడికొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, మేడికొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోట గోపాలకృష్ణ ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమాన్ని ఉద్దేశించి విలేకరుల సమావేశంలో కోట గోపాలకష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ రానున్న ఎన్నికల్లో ప్రభావం చూపుతుందని

తెలిపారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచి బాణాసంచా పేల్చారు. ఈ కార్యక్రమంలో ఎం కిరణ్, కే కోటయ్య, కే వెంకట్రావు, ఆనందు, గన్ సైదా మండలంలోని గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెదకూరపాడు

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విజయోత్సవ సంబరాలు పెదకూరపాడు లో నిర్వహించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుపుపై పల్నాడు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంటా గోపి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు టపాసులు పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. పెదకూరపాడు జండా చెట్టు సెంటర్ నుండి కచేరి సెంటర్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా గంటా గోపి మాట్లాడుతూ తెలంగాణలో విజయం వల్ల రాబోయే రోజుల్లో ఆంధ్ర పదేశ్లో కూడా కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతుందని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పెర ఉదయ శంకర్, పసుపులేటి తిరుపతిరావ,ట్రు, బలుసు పాటి గోపి, గంటా తిరుపతిరావు ,తిన్నలూరి గోపి, అబ్దుల్ రహీం, షేక్ అలీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ జానీ తదితర నాయకులు పాల్గొన్నారు.

వరగానిలో జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-పెదనందిపాడు

పెదనందిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ని వరగాని గ్రామంలో పోలీసులకు వచ్చిన సమాచారము మేరకు ఊరి చివర పొదలలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులో తీసుకొని వారి వద్ద నుండి 3,330 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు పెదనందిపాడు ఏఎస్ఐ నార్నె శ్రీనివాసరావు తెలిపారు, వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని తెలిపారు.

ఆకట్టుకున్న అగ్రిటెక్ ప్రదర్శన

ప్రజాశక్తి-తాడికొండ

లాంలో ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన అగ్రి టెక్ -2023లో భాగంగా ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరికరాల ప్రదర్శనను రైతులు ఆసక్తిగా తిలకించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ, కషి విజ్ఞాన కేంద్రాలు, వ్యవసాయానికి సంబంధించిన పరిశ్రమలు ఏర్పాటు చేసిన ప్రదర్శనను వ్యవసాయశాఖ మంత్రి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. స్టాల్స్‌ను ఆయన పరిశీలించారు.కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి తొలి వ్యవసాయశాఖ మంత్రిగా పనిచేసిన బాబు రాజేంద్రప్రసాదు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని డిసెంబరు 3వ తేదీ దేశ వ్యాప్తంగా జాతీయ వ్యవసాయ విద్యా దినోత్సవం నిర్వహించుకుంటున్నామన్నారు. వ్యవసాయానికి ముఖ్యమైన నేలల ఆరోగ్య కోసం డిసెంబరు 5వ తేదీ ప్రపంచ నేల దినోత్సవం జరుపుకుంటున్నామని, దీనిలో భాగంగా ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో డిసెంబరు 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు ప్రతి సంవత్సరం అగ్రిటెక్ 2023ను నిర్వహించటం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 67 శాతం మంది వ్యవసాయం అధారంగా జీవిస్తున్నారన్నారు. అందువలన రైతుల సమస్యలకు గ్రామస్థాయిలోనే వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచనలు సలహాలు ఇచ్చేందుకు దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రతి గ్రామంలో రైతుభరోసా కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.ప్రతి సంవత్సరం అగ్రిటెక్ పేరుతో మూడు రోజులు యూనివర్సిటీలో ప్రతి రోజు ఒక అంశంపై వ్యవసాయసదస్సు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఇటువంటి సదస్సుల వలన వ్యవసాయరంగం అమలు చేసే కార్యక్రమాల మంచి సత్ఫలితాలు ఇస్తాయన్నారు.ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి డా. శారదా జయలక్ష్మీ దేవి మాట్లాడుతూ వ్యవసాయంలో చీడపీడల నివారించి, అత్యధునిక సాంకేతి పరిజ్ఞానంతో రైతులు అధిక దిగుబడులు సాధించేలా పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. మధ్యాహ్నం జరిగిన సదస్సులో ఫుడ్ ప్రాసెసింగ్ లో సూక్ష్మ మరియు చిన్న పరిశ్రమల స్థాపించడానికి గల అవకాశాలు గురించి ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ నిర్వాహకులు శ్రీధర్ రెడ్డి , వారు తెలియజేయగా నేల ఆరోగ్యం కోసం సమగ్ర యాజమాన్యం మరియు కొత్త తరం ఎరువులు గురించి డిఎన్‌ఎచ్ కోరమండల్ ఇంటర్నేషనల్ జి.వి. సుబ్బారెడ్డి వారు తెలియజేశారు. స్థిరమైన వ్యవసాయం కోసం జీవ మరియు పునరుత్పత్తి పద్ధతుల గురించి డా.కె ఆర్ కె రెడ్డి బయో ఇస్టేటిక్స్ సంస్థ నుంచి తెలియజేశారు. రైతులకు అందుబాటులో శాస్త్రీయ పరిజ్ఞానము అనే అంశం గురించి సిఎబిఐ వారు తెలియజేయగా, అదేవిధంగా సస్యరక్షణ మందులు ఆవిష్కరణ అనే పద్ధతిపై అర్జీ. అగర్వాల్ వివరించారు. రైతులు, శాస్త్రవేత్తలు మరియు పరిశ్రమల ప్రతినిధులతో వివిధ అంశాల మీద ముఖాముఖి అనేది నిర్వహించడం జరిగింది. అగ్రి టెక్ 2023 ప్రదర్శన అనేక రకాల వ్యవసాయ ఆవిష్కరణలను ప్రదర్శించడం జరిగింది. వీటిలో వివిధ పంటలలో కొత్త రకాలు కలుపు తీయుటకు రోబోట్లు , ఆగ్రోమెటోరోలాజికల్ ఫోర్కాస్టింగ్ సిస్టమ్స్ , పంట కోత యంత్రాలు , సేంద్రీయ ఇన్పుట్లు మరియు ఉత్పత్తులు , మిల్లెట్ ప్రాసెసింగ్ పరికరాలు, ఉత్పత్తులు వున్నాయి. విద్యార్థులు సందర్శించేందుకు వీలుగా 15 రకాల వివిధ పంటలను క్షేత్రంలో ఉంచారు. మాజీ ఉప కులపతి డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, రిజిస్ట్రార్ రామారావు, విస్తరణ సంచాలకులు డా. ఎ.సుబ్బారెడ్డి, పరిశోధన సంచాలకులు డా. ఎ.సుబ్బరామిరెడ్డి, అశోచమ్ డైరక్టర్ దినేష్ బాబు, ఎస్ బీ ఐ డీజీఎం హేమా, ధనుకా సంస్థల చైర్మన్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.



మురుగు శుద్ధి వాహనాలను ప్రారంభిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

స్వచ్ఛతకు సమిష్టి కృషి : మంత్రి అంబటి

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

స్వచ్ఛత ఉద్యమ సహకారానికి అందరూ కృషి చేయాలని రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు పిలుపు నిచ్చారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఆదివారం స్వచ్ఛత ఉద్యమంలో భాగంగా మున్సి పల్ కార్మికులకు ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి సహకారంతో అందించిన మురుగు శుద్ధి వాహనాలను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు . ఈ సందర్భగా మంత్రి మాట్లాడుతూ మున్సిపాలిటి సమగ్ర అభి వృద్ధికి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని, పారిశుధ్య, స్వచ్ఛత నిర్వ హణ నిరంతరం ప్రక్రియ అని చెప్పారు. ప్రభుత్వ వన రులను మున్సిపల్ కార్మికులు ఉపయోగించుకొని ఆర్థిక పురోభివృద్ధిని సాధించాలని సూచించారు. మురుగు శుద్ధి వాహనాలను ఉపయోగించి స్వచ్ఛతకు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో కాలేజీ. కమిషనర్ కె.షమ్మీ, మున్సిపల్ నాయకులు సిహెచ్ సాంబశివరావు, ఎ.శివప్రసాద్ పాల్గొన్నారు.

బిఎల్ఒకు సూచనలిస్తున్న తహశీల్దార్ సురేష్

ఓటు హక్కు కోసం 499 దరఖాస్తులు

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి నియోజకవర్గంలో ఓటర్ల జాబితా సవరణ పై రెండు రోజులు పోలింగ్ బూతులు వద్ద నిర్వహించిన ప్రత్యేక శిబిరాల్లో నూతన ఓటు హక్కు కోసం 499 దరఖాస్తులు వచ్చినట్లు తహశీల్దార్ సురేష్ ఆదివారం తెలిపారు. సత్తెనపల్లి మండలంలో వివిధ పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ ఆదివారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద బిఎల్ఒలు ఓటర్లకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. శనివారం, ఆదివారం నిర్వహించిన ప్రత్యేక శిబిరాల్లో 1202 దరఖాస్తు వచ్చాయని, వీటిలో ఫారం-6 దరఖాస్తులు .499,ఫారం 7 దరఖాస్తులు 340, ఫారం-8 దరఖాస్తులు 363 ఉన్నట్లు చెప్పారు. సత్తెనపల్లి రూరల్ మండలం లో నూతన ఓటు హక్కు కోసం 158, మున్సిపాలిటీ లో 176, రాజుపాలెం 6, నకరికల్లు 63, ముప్పాళ్ళ 93 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. తొలగింపుల కోసం సత్తెనపల్లి మండలంలో 79, మున్సిపాలిటలో117,రాజుపాలెంలో40, నకరికల్లులో 82, ముప్పాళ్ళలో 22 దరఖాస్తులు వచ్చినట్లు వివరించారు. సవరణల కోసం సత్తెనపల్లి రూరల్ మండలంలో 177, మున్సిపాలిటీలో118, రాజుపాలెంలో 26, నకరికల్లులో 25, ముప్పాళ్ళలో 17 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

ప్రజాశక్తి-పెదకూరపాడు

ఓట్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులు పై స్పెషల్ క్యాంపెయిన్ డే ఆదివారం నిర్వహించారు. మండలం లోని కంభంపాడు, తాళ్లూరు పోలింగ్ కేంద్రాలను పెదకూర పాడు మండల తహ శీల్దార్ జియా తనిఖీ చేశారు. ఫారం-6, ఫారం-7, ఫారం-8లకు సంబంధించి వరుసగా 75, 94, 28 దరఖాస్తులు వచ్చినట్లు తహశీల్దార్ తెలిపారు.

'ఆశా'లపై పనిభారం తగ్గించండి

- సమస్యలు పరిష్కరించాలని డిమాండ్
- 11 , 12 తేదీల్లో 36 గంటల ధర్నా జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కనీస వేతనం, గ్రూప్ ఇన్సూరెన్స్ ,వేతనంతో కూడిన సెలవులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర డిమాండ్ల సాధన కోసం ఈ నెల 11, 12 తేదీలలో జరగనున్న 36 గంటల ధర్నాలో ఆశా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎపి ఆశా వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శివ కుమారి పిలుపు నిచ్చారు. ఆదివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి . రవికి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశాలతో వెట్టి చాకిరి చేయిస్తున్న ప్రభుత్వం గౌరవ వేతనంతో సరిపెడుతోందని విమర్శించారు. పెరిగిన పని భారాన్ని తగ్గించాలని ఆన్‌లైన్ లేదా రికార్డు వరకు ఏదో ఒక పని మాత్రమే చేయించాలని తదితర డిమాండ్లతో ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 36 గంటల ధర్నా చేపట్టనున్నట్టు చెప్పారు. ఆరోగ్య వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలిచి పని చేస్తున్న ఆశా వర్కర్ల దుస్థితిపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, ప్రజలకు సాధారణ టీకాలతో పాటు ఆరోగ్య సంబంధిత పనులతో వారి పరిధిలోని గృహాల్లో ఆరోగ్య సర్వేలు నిర్వహిస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా వ్యవహరిస్తూ అతి తక్కువ ప్రోత్సాహాలతో పని చేస్తున్నారన్నారు. ఆశాలకు సామాజిక భద్రత, పెన్షన్ ఇతర ప్రయోజనాలను అమలు చేయాలన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక ఆశాలపై పని భారం పెంచిందని, రూ.10 వేలు వేతనంతో వెట్టి చాకిరి చేయించుకుంటూ శ్రమ దోపిడీకి పాల్పడుతోందని విమర్శించారు. వైద్య సిబ్బంది చేయాల్సిన అనేక రకాల పనులను బెదిరింపులకు గురిచేసి పని చేయించుకుంటున్నారని, ఎటువంటి శిక్షణ లేకుండా మొబైల్ వర్క్ కు సంబంధించి పనిచేయిస్తున్నారని, 14 రకాల యాప్ లతో పని చేయాలంటే ఆశాలు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నట్లు చెప్పారు. ప్రతిరోజు రిజిస్టర్‌లో సంతకాలు చేయడం, హెల్త్ సెంటర్లలో , సచివాలయాలలో రోజంతా గడపడం, గృహాల సందర్శనతో ఆశాలు మానసిక ఒత్తిడికి గురై అనారోగ్యం పాలవుతున్నారని , కొందరు మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో సెలవుల కోసం అధికారుల దయా దక్షిణ్యాలపై ఆధార పడాల్సి వస్తోందని అన్నారు. విధి నిర్వహణలో భాగంగా వారు చేసే ప్రయాణాలకు రూ.3 నుండి 4 వేలు ఖర్చు చేయాల్సి వస్తోదని, టిఎ, డిఎలను ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ పొందిన ఆశాలకు రూ.5 లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ కింద ఇవ్వాలని, ప్రభుత్వ సెలవులు, మెడికల్ సెలవులు వేతనంతో కూడిన మెటర్నరీ సెలవులు, 62 ఏళ్ల వరకు రిటైర్మెంట్ జీవో వర్తింప చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో మృతి చెందిన ఆశా లకు ఒక్కొక్క కుటుంబానికి రూ.10 లక్షలు చొప్పున ఇవ్వాలని, ఎఎన్ఎం హెల్త్ సెక్ర టరీ నియామకాలలో ఆశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తదితర డిమాండ్లతో ఈ ధర్నా చేయనున్నట్లు చెప్పార. కార్యక్రమంలో ఆశాలు కనక రత్నం, కృష్ణకుమారి, రూప తదితరులు పాల్గొన్నారు.

డిఎం అండ్ అండ్ హెచ్ఒ డాక్టర్ బి.రవికి వినతిపత్రం ఇస్తున్న యూనియన్ నాయకులు, ఆశాలు

అంగన్వాడీల సమస్యల పరిష్కారంపై మొండివైఖరి తగదు

- 8 నుండి సమ్మెకు దిగుతున్నాం
- ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

అంగన్వాడీల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అవలంబిస్తున్న మొండి వైఖరి వీడాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లేశ్వరి ఆరోపించారు. ఈ మేరకు పల్నాడు విజ్ఞాన కేంద్రం నుండి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అంగన్వాడీల సమస్యలు పరిష్క రించాలని తమ డిమాండ్లను తెలియజేస్తూ పీడీ కార్యాలయాల వద్ద జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పలు రూపాలలో నిరసన చేపట్టి వారికి పత్రాలు పలు ప్రాంతాలలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం మొండివైఖరి వీడడం లేదన్నారు.

అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని బడ్జెట్ ముందుగానే విడుదల చేయాలని నాణ్యమైన సరుకులు సరఫరా చేయాలని ఉచితంగా గ్యాస్ సిలిండర్లు తెలంగాణ కంటే అదనపు వేతనాలు బహిరంగ మార్కెట్ కు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని తదితర డిమాండ్ల సాధనకు ఇటీవల సమ్మెకు పిలుపునివ్వగా చర్చలకు పిలిచిన ఉన్నతాధికారులు స్పష్టమైన హామీలు ఇవ్వలేదని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్ తో యూనియన్ ఆధ్వర్యంలో పోరాటాలు చేసు _న్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీలను మోసం చేసిన ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని ఆమె హెచ్చరించారు. డిసెంబర్ 8 నుండి సమ్మెలోకి వెళ్తున్నట్లు ప్రకటించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయకుమార్, యూనియన్ పల్నాడు జిల్లా అధ్యక్షురాలు కెపి మెటిల్డాదేవి నరసరావుపేట ప్రాజెక్టు కార్యదర్శి నిర్మల,యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రసన్న పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వండి

ప్రజాశక్తి-వినుకొండ

అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు, వర్కర్స్ కి హెల్పర్స్ కి రెండు లక్షలు ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. హనుమంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ నెల 8 నుండి జరగనున్న సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం సిఐటియు కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హనుమంతరెడ్డి మాట్లాడుతూ తమిళనాడులో మాదిరిగా గ్రాడ్యూటి సౌకర్యం కల్పించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న టిఎ, డిఎ బిల్లులు వెం టనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ కోశాధికారి ఎ.ఎల్ ప్రసన్న కుమారి, సేమ్ టు యు పట్టణ కార్యదర్శి అంగలకుదురు ఆంజనేయులు, షేక్ నాసర్ బి, శ్రీదేవి పాల్గొన్నారు.

వినుకొండలోని సిఐటియు కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

కార్మిక సమస్య పరిష్కారం కోసం పోరాడిన ఏసు

ప్రజాశక్తి-వినుకొండ

మిల్ కార్మికుడిగా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం , సిపిఎం కార్యదర్శిగా పనిచేస్తూ మృతి చెందిన గుంజరి యేసు రెండవ వర్ధంతి సభ సిఐటియు కార్యదర్శి ఎ.ఆంజనేయులు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ముందుగా యేసు చిత్ర పటానికి సిఐటియు అధ్యక్షురాలు ఎ.తిరుమల లక్ష్మి పూల మాల వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పల్నాడు జిల్లా సిఐటియు అధ్యక్షులు కె.హనుమంతరెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్ట్ పార్టీ పట్ల ఆకర్షితుడైన యేసు పేదల సమస్యలపై పోరాటాలు చేశారని అన్నారు. సిపిఎం కార్యదర్శి బొంకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్యకర్తలతో, అందరితో కలిసిమెలసి ఉండేవారని గుర్తుచేసు కున్నారు. కార్యక్రమంలో ఆర్. ముని వెంకటేశ్వర్లు, జి. నాగేంద్రుడు, జి.నవీన్, రామకృష్ణ, గంగాధర్, ఎస్కె నాసర్ బి పాల్గొన్నారు.

ఏసు రెండవ వర్ధంతి సభలో నివాళులర్పిస్తున్న సిఐటియు నాయకులు

8 నుండి అంగన్వాడీల సమ్మె

జయప్రదం చేయాలని విస్తృత సమావేశాల్లో నాయకుల పిలుపు

గుంటూరు సమావేశంలో మాట్లాడుతున్న దీప్తి మనోజ

ప్రజాశక్తి-గుంటూరు

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని, లబ్ధిదారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం డిసెంబర్ 8 నుండి రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన నిరవధిక సమ్మెను జిల్లాలోని అన్ని మండలాల్లో జయప్రదం చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి పి.దీప్తి మనోజ పిలుపునిచ్చారు. పాత గుంటూరు సిఐటియు కార్యాలయంలో ఏవిఎన్ కుమారి అధ్యక్షతన ఆదివారం జరిగిన జిల్లా విస్తత సమావేశంలో ఆమె ప్రసంగించారు. జిల్లాలో నూరుశాతం సమ్మె విజయవంతం చేయటానికి అంగన్‌వాడీలు సిద్ధమయ్యారని తెలిపారు. రాష్ట్ర, జిల్లా, ప్రాజెక్టు అధికారులకు సమ్మె నోటీసులు ఇచ్చామని, నిర్దిష్టమైన హామీలతో సానుకూలంగా స్పందించకుంటే సమ్మె తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాన్ని నాలుగున్నరేళ్లగడిచినా అమలు చేయలేదని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాల్సి ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోట్లేదని విమర్శించారు. లబ్ధిదారులకు అందించే ఆహారంలో నాణ్యత కొరవడిందని, పదేపదే అధికారుల దష్టికి ఈ విషయం తీసుకువెళ్లినా పరిష్కారం కావట్లేదని, దీంతో లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. జిల్లా అధ్యక్షులు ఏవిఎన్ కుమారి మాట్లాడుతూ ప్రభుత్వం రకరకాల యాప్‌లు ప్రవేశపెట్టి వాటిపై పని చేసేందుకు కనీసం శిక్షణ కూడా ఇవ్వకుండా, వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. రిటైర్మెంట్ వయస్సును 62 ఏళ్లకు పెంచాలని, హెల్పర్ల ప్రమోషన్‌కు వయోపరిమితి 50 ఏళ్లకు పెంచాలని, ప్రమోషన్లలో రాజకీయ జోక్యం, అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మె సన్నాహాలలో భాగంగా రేపటినుండి జిల్లాలోని అన్ని సెంటర్లలో అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతారని, అన్ని అంగన్వాడీ కేంద్రాల ముందు సమ్మె నోటీసు బోర్డులు ప్రదర్శిస్తారని తెలిపారు. డిసెంబర్ 6న అన్ని గ్రామాలు, పట్టణాల్లో అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రం అందచేస్తామని,8వ తేదీ నుండి అన్ని సెంటర్లు మూసివేసి మండల కేంద్రాలలో సమ్మె శిబిరాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల నిరసనలపై తీవ్రమైన నిర్బంధం ప్రయోగిస్తున్నదని అయినప్పటికీ అంగన్వాడీలు ఆటంకాలను అధిగమించి పోరాటాలు నిర్వహిస్తున్నారని అదే స్ఫూర్తితో డిసెంబర్ 8 నుండి నిరవధిక సమ్మెకు పూనుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమ్మె విజయవంతం అయ్యేందుకు సిఐటియు కమిటీలన్నీ అంగన్వాడీలకు అండగా ఉంటాయని ప్రకటించారు. సమావేశంలో చిన్న వెంకాయమ్మను జిల్లా ఉపాధ్యక్షురాలుగా, టి రాధా సహాయ కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కోశాధికారి ఏ. పద్మ, జిల్లా నాయకులు సుకన్య ఆదిలక్ష్మి పాల్గొన్నారు

తుళ్లూరు సమావేశంలో మాట్లాడుతున్న వై నేతాజీ

ప్రజాశక్తి - తుళ్లూరు : ఈనెల 8 వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా జరిగే అంగన్వాడీల నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ పిలుపు నిచ్చారు. ఆదివారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో మండలస్థాయి అంగన్వాడీల విస్తృత సమావేశంలో నేతాజీ ప్రసంగించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అంగ న్వాడీలకు కేటాయించిన నిధులను తగ్గిస్తూ వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వారిపై కక్ష సాధింపులకు పాల్పడు తోందని, సమస్యలపై కనీసం చర్చలు కూడా జరపకపోవడం దారుణ మన్నారు. గత్యంతరం లేని పరిస్థితిలో అంగన్వాడీలు సమ్మెబాట పట్టారని దీనికి ప్రభుత్వమే కారణమన్నారు. సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు మాట్లాడుతూ తుళ్లూరులో ఈనెల 8 నుండి అంగన్ వాడిల సమ్మె శిబిరం ఏర్పాటు చేయడం జరుగు తుందని, మండల పరిధిలోని అంగన్ వాడి టీచర్లు, ఆయాలు తప్పనిసరిగా సెంటర్లు మూసివేసి సమ్మెలో పాల్గొనాలని అన్నారు. సమావేశంలో సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం రవి, అంగన్ వాడి యూనియన్ కు చెందిన రజిని, విజయలక్ష్మి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కె.లక్ష్మి

11, 12 తేదీల్లో కలెక్టరేట్ వద్ద ఆశాల ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

ఆశా వర్కర్ల సమస్యలపై కలెక్టరేట్ ఎదుట డిసెంబర్ 11, 12 తేదీల్లో గుంటూరు కలెక్టరేట్ వద్ద 36 గంటల నిరవధిక ధర్నా నిర్వహిస్తున్నట్లు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి కె.జ్యోతి తెలిపారు. పాతగుంటూరులోని సిఐటియు కార్యాలయంలో కె.లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా విస్తత సమావేశంలో ఆమె ప్రసంగించారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని, పని భారం తగ్గించాలని, రిటైర్మెంట్ సౌకర్యాలు ఐదు లక్షలు, వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రిటైర్మెంట్ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని, ఏఎన్ఎం, హెల్త్ సెక్రటరీల నియామకాలలో ఆశ వర్కర్లకు వెయిటేజీ ఇవ్వాలని, తదితర డిమాండ్ల సాధన కోసం జరిగే నిరసనలో ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆశ వర్కర్లపై విపరీతమైన పని భారం మోపిందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆశ వర్కర్లకు వర్తింపజేయట్లేదన్నారు. ఆశ వర్కర్లు రిటైర్మెంట్ అనంతరం దుర్భరమైన జీవితాన్ని గడపాల్సి వస్తున్నదని అన్నారు. వారాంతపు సెలవులు, మెటర్నిటీ లీవులు, క్యాజువల్ లీవులు, మెడికల్ లీవులు లేకుండా వెట్టి చాకిరి చేయాల్సిన దారుణమైన పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటానికి సిఐటియు అనుబంధ సంఘాలన్నీ మద్దతుగా ఉంటాయని ప్రకటించారు. ప్రభుత్వం ఆశ వర్కర్ల గోడు ఆలకించి సమస్యల పరిష్కారానికి తగిన చొరవ చూపించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యూనియన్ జిల్లా కోశాధికారి ఎస్.లక్ష్మి, ఉపాధ్యక్షులు జి.వాణి, జిల్లా నాయకులు వి.స్వర్ణకుమారి, ఆర్.సునీత, టి.రెబ్కా తదితరులు పాల్గొన్నారు.

'కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలు - కార్మిక, ఉద్యోగులపై ప్రభావం'

17న గుంటూరులో రాష్ట్ర సెమినార్

ప్రజాశక్తి - తుళ్లూరు

'కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలు – ఉద్యోగులు, కార్మికులపై ప్రభావం' అనే అంశంపై గుంటూరులో 17వ తేదీన నిర్వహించే రాష్ట్ర సెమినార్‌ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ కోరారు. పరస సత్యనారాయణ శతజయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీ ఆధ్వర్యం లో నిర్వహించే సెమినార్ కరపత్రాలను తుళ్లూరులో నాయకులు ఆవిష్క రించారు. అనంతరం నేతాజీ మాట్లాడుతూ, కొత్తగూడెం ఎమ్మెల్యేగా ఎన్నికై, విశాఖ ఉక్కు సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పోరాటంలో భాగంగా తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన పరస సత్యనారాయణ కార్మిక వర్గం కోసం అనేక పోరాటాలు నిర్వహించారని అన్నారు. పరస సత్యన్నారాయణ ఉమ్మడి రాష్ట్ర సిఐటియు అధ్యక్షులుగా రెండున్నర దశాబ్దాలు పని చేశారని చెప్పా రు. డిసెంబర్ 17 ఉదయం 10 గంటలకు గుంటూరు లో జరిగే సెమినార్‌లో ఎమ్మెల్సీలు కె ఎస్ లక్ష్మణరావు,ఐ వెంకటేశ్వర రావు, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ వి నాగేశ్వరరావు తదితరులు ఉపన్యసిస్తారని సెమినార్‌ను జయప్రదం చేయాలని నేతాజీ కోరారు. కార్యక్రమంలో సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం రవి, ఎం భాగ్యరాజు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్‌కు రోటరీ క్లబ్ సత్కారం

ప్రజాశక్తి - తెనాలి

సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బృందాన్ని రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ కన్నెగంటి మురళీకృష్ణ సారధ్యంలో సత్కరించారు. రూరల్ గ్రామం పెదరావూరులో ఆదివారం నిర్వహించిన అసోసియేషన్ సమావేశానికి ఖాదర్ బాషా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మురళీకృష్ణ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రతి నెల క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ సభ్యుల సమస్యలపై చర్చించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా 75 సంవత్సరాలు నిండిన సభ్యులు ఎం హనుమంతరావు, ఎస్ వెంకటేశ్వరరావు, కె చంద్రమౌళి, వై సుభాష్ చంద్రబోస్, వై హనుమంతరావు, నరసింహారావు ను సత్కరించారు. కార్యక్రమంలో గుప్త వెంకటరత్నం, మారౌతు సీతారామయ్య, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

14వ రోజుకు గుంటూరు ఛానల్ దీక్షలు

ప్రజాశక్తి - పెదనందిపాడు

గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించాలని కోరుతూ నల్లమడ రైతు సంఘం ఆధ్వర్యంలో పెదనందిపాడులో చేపట్టిన నిరసన ఈరోజు ఆదివారంతో14వ రోజుకు చేరుకుంది. నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజ మోహన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం నిధులు కేటాయించి కాలువ పనులు పూర్తి చేసే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. నిరసన దీక్షలో మహిళా రైతుల కూడా పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు తెలుపుతున్నారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం నిరసన దీక్షలో రైతులు మేకల ప్రసాద్, పంగులూరి వీరయ్య చౌదరి, గోగులమూడి చిన్న వెంకటేశ్వర్లు, పంగులూరి హనుమంతరావు, లావు వీరభద్రం, వి సత్యనారాయణ, ఎన్ పోతురాజు, లాయర్ ఎనమల భాస్కర గౌడ్, ఆచంట వెంకట సుబ్బారావు, చెన్నుపల్లి బ్రహ్మం, నాయుడు సుబ్బారావు, పంగులూరి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

అథ్లెటిక్స్ కోచ్ సత్యనారాయణ

ప్రజాశక్తి- మంగళగిరి రూరల్

యువత క్రీడల్లో రాణించాలని అథ్లెటిక్ కోచ్, అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పివిఎస్‌బి సత్యన్నా రాయణ తెలిపారు. ఆదివారం చినకాకాని ఎన్నారై జంక్షన్‌లోని లక్ష్మీఫంక్షన్ హాలులో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన ప్రసంగించారు. యువత క్రీడారంగంలో ఆసక్తి పెంపొందించుకొని మంచి క్రీడాకారులుగా రాణించాలన్నారు. అసోసియేషన్ ప్రతి ఏడాది మూడు మెడికల్ క్యాంపులు, రెండు స్పోర్ట్స్ మీట్స్, విజేత రన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. నగరంలో మంచి గ్రౌండ్ పరిశీలించి ఆ గ్రౌండ్లో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆసక్తి గల వారికి వ్యాయామంలో శిక్షణ ఇస్తామ న్నారు. కానున్న రోజుల్లో నియోజ కవర్గంలో మరిన్ని క్రీడా పోటీలను దాతలను కలుపుకుని నిర్వహిస్తామన్నారు. అనంతరం అసోసియేషన్ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న నలుగురు క్రీడాకారులను, క్రీడాకారులుగా ఉండి తమ కుమారులను జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చి దిద్దుతున్న మరో నలుగురు క్రీడాకారులను ఈ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి షేక్ ఖలీల్, అసోసియేషన్ కార్యదర్శి ఐ వెంకట్రావు, ప్రతి నిధులు ఎం శ్రీనివాసరావు, బాపూజీ, గద్దె శ్రీను, బాజీ ఖాన్, షేక్ ఖాజావలి, రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న, తహశీల్దార్, ఎన్ఎస్ఎస్ బృందం

వివిఐటిలో విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన

ప్రజాశక్తి-తెనాలి

నంబూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వివిఐటి) కళాశాలలో ఆదివారం ఓటు హక్కు పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో తహసీల్దార్ పెళ్లూరి రత్నం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు ఓటు ప్రాధాన్యత, ఓటర్ గా నమోదు కావడానికి అర్హతలను వివరించారు. ప్రజాస్వామ్యం పరిరక్షణలో ఓటు హక్కు ఎంతో విలువైనదని చెప్పారు. విద్యార్థులు అవగాహన కలిగి ఉండి తల్లిదండ్రులలో, పొరుగువారిలో కూడా ఓటు హక్కు పై అవగాహన పెంపొందించాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అర్హులైన విద్యార్థులంతా ఓటర్లుగా నమోదు కావడానికి ఎన్ఎస్ఎస్ విద్యార్థులు చొరవ చూపాలన్నారు. ఓటు హక్కును సరైన మార్గంలో ఉపయోగిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ ఐ ఎల్ కె భక్తసింగ్, విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

పోలిగ్ కేంద్రాల్లో పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆదివారం బూత్ లెవెల్ ఆఫీసర్ల స్పెషల్ క్యాంపెయిన్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ములకలూరు, ఇస్సపాలెం ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. అందులో భాగంగా ములకలూరు 76, 77, 78, ఇస్సపాలెం లోని 83, 84, 85 పోలింగ్ బూత్‌లను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. బూత్ లెవెల్ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు 18,19 ఏళ్లు పూర్తయిన వారు ఫారం-6 అప్లికేషన్లను కలెక్టర్‌కు అందజేశారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి రమణ నాయక్ పాల్గొన్నారు.

ఫారం- 6 ను లకలెక్టర్ కు అందజేస్తున్న ఓటు కోసం దరఖాస్తు చేసుకున్న యువత

'గిరిజన ప్రాంతాల్లో రోడ్లు వేయలేని దుస్థితి'

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఎస్టీ సామాజిక వర్గీయుల ఓట్లతో అ ధికారం చేపట్టిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం, ఎస్టీ ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచిన నేతలు రోడ్లు వేయలేని దుస్థితిలో ఉన్నారని ఎపి గిరిజన సంఘ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. శ్రీను నాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలో ఎన్ఆర్‌టి సెంటర్‌లోని సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మన్యం జిల్లా సాలూరు నియోజవర్గంతో పాటు పలు చోట్ల రోడ్లు లేవాని ఈ విషయాన్ని ఎమ్మెల్యే, అధికారులకు తెలియ పరిచినా పట్టించుకోకపోవడంతో ఆ ప్రాం తంలోని గిరిజనులు స్వయంగా చందాలు వేసుకుని సుమారు 29 లక్షల ఖర్చుతో 11 చోట్ల రోడ్డు వేసుకోవడం ప్రభుత్వానికి సిగ్గు చేటని అన్నారు.గర్భిణులకు వైద్యం కోసం డోలి పద్ధతిని అవలంభించి నడకదారి గుండా ఆసుపత్రులకు తరలించే వారని, దీంతో గిరిజన మహిళలు మృత్యువాత పడిన సందర్భాలు చాలా ఉన్నట్లు చెప్పారు. బడ్జెట్ ఉపప్రణాళిక నిధులను సంక్షేమ పథకాలకు వాడుకొని కనీసం గిరిజన ప్రాంతాల్లో రోడ్డు సౌకర్యం కల్పించాలని జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ ఈ రాష్ట్రానికి అవసరం లేదని అన్నారు. సమావేశంలో గౌరవాధ్యక్షులు బి. చిన్న నాయక్, పట్టణ అధ్యక్షులు పాలపర్తి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు దేవర డేవిడ్, కోశాధికారి బి. రాంబాబు బాబు, విద్యార్థి కన్వీనర్ కె.వాగ్యా నాయక్ పాల్గొన్నారు.

సంతకుడిపాడులో జనసేన కార్యాలయం

ప్రజాశక్తి-రొంపిచర్ల

మండలంలోని సంతగుడిపాడు గ్రామంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని నరసరావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి సయ్యద్ జిలాని ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు జనసైనికులు కలిసి పనిచేయటం కార్యాలయం ప్రారంభించుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుపుపై హర్ష వ్యకం చేశారు. కార్య క్రమంలో నరసరావుపేట మండల జనసేన అధ్యక్షులు కె. గోవిందరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు జీవీఎస్ ప్రసాద్, టిడిపి నాయకులు పాల్గొన్నారు

రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల జూడో పోటీలకు జిల్లా జట్ల ఎంపిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ బాల బాలికల జూడో ఛాంపియన్‌షిప్- 2023 పోటీలకు ఈ నెల 9 నుండి 11వ తేదీ వరకు తిరుపతిలోని శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరుగనున్నట్లు జూడో సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి జి.సాయిరాం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు పల్నాడు జిల్లా జట్టు ఎంపికలను స్థానిక సత్తెనపల్లి రోడ్డులోని జిల్లా క్రీడా ప్రాంగణంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ ఎంపికల్లో 2009 నుండి 2011 మధ్య జన్మించిన బాల బాలికలను అర్హులుగా ప్రకటించామని, అర్హత కలిగిన బాల బాలికలను వారి బరువు ఆధా రంగా ఎంపిక చేసినట్లు వివరించారు.

శిక్షణలో నేర్చుకున్న అంశాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆశా కార్యకర్తలకు గుంటూరు లోని మహిళా ప్రాంగణంలో గత నెల 27 నుండి నిర్వహిస్తున్న ఆశా ఇండక్షన్ శిక్షణా కార్యక్రమం సోమవారం ముగియనుంది. పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి ముఖ్య అతిథిగా పాల్గొని వారికి శిక్షణ ఇచ్చారు. డాక్టర్ రవి మాట్లాడుతూ ఆశాలు మాతా,శిశు సంరక్షణ, సంక్షేమ కార్యక్రమాలు అన్ని సక్రమంగా నిర్వహించేందుకు శిక్షణ కార్యక్రమాలు ఉపయోగపడాయని చెప్పారు. ఆశాలు వారి పరిధిలో మాతా,శిశు మరణాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించామన్నారు. శిక్షణా తరగతులు ద్వారా నేర్చుకున్న అంశాలు ఆశాలు ఆశాలు సద్వినియోగం చేసుకోవాలని హెచ్.బి.ఎన్.సి/ హెచ్.బి.వై.సి లను చురుకుగా నిర్వహించి ఆరోగ్య సేవలను అందరికి అందించేలా కృషి చేసి జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని కోరారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న ఆశా లకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో డి.పి.హెచ్.యన్.ఒ బి.సురేఖ, డి.సి.యమ్ నందిగం సురేష్ గారు, ఆశా కార్యకర్తల ట్రైనర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తకు సర్టిఫికెట్ ప్రదానం చేస్తున్న డాక్టంద్ బి.రవి

శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఆశా కార్యకర్తలు

మౌలిక వసతులు కల్పించలేని ప్రభుత్వం: టిడిపి

ప్రజాశక్తి-వినుకొండ

టిడిపి అధినేత చంద్రబాబుతోనే రాష్ట్రంలో భవిష్యత్తు ఉంటుందని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని 29వ వార్డులో జనసేన-టిడిపి సంయుక్తంగా ఆదివారం రాత్రి 'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీ.వి ఆంజనేయులు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కొనిజేటి నాగ శ్రీను రాయల్ పాల్గొని ఇంటింటికి తిరిగి టిడిపి మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేశారు. వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జివి ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో నకిలీ మద్యం వ్యాపారం విచ్చలవిడిగా సాగుతోందని విమ ర్శించారు. మద్యపానం నిషేధం చేస్తానని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి వీధికొక బెల్ట్ షాపు పెట్టించి, రాష్ట్రంలో మద్యం మాఫియా నడుపుతూ ప్రజలను మోసం చేశారన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని గద్దెనెక్కాక తీరని అన్యాయం చేశారని, పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తూ పన్నుల రూపంలో ప్రజల వద్ద నుండి దోచుకుంటూ ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారని మండిపడ్డారు.

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అవినీతి,అక్రమాలు పెరిగిపోయాయని, అధికారం అడ్డం పెట్టుకొని సహజ వనరులను దోచుకుంటూ కోట్లు కొల్లగొడుతున్నారని అన్నారు. పట్టణంలోని వార్డుల్లో ఎక్కడ చూసినా ప్రజా సమస్యలు తెష్టవేశాయని, మౌలిక వసతులు కల్పించడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందన్నారు. మున్సిపాలిటీ నిధులతో వార్డుల్లో అభివృద్ధి పనులు చేయాల్సి ఉండగా ఎమ్మెల్యే తన వ్యక్తిగత స్వార్థానికి, తన ఆస్తులకు విలువను పెంచుకునేందుకు తన భూముల వద్ద రోడ్లు వేసుకొని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. డ్రైనేజీ, వీధిలైట్లు, రోడ్లు, మురుగునీరు, త్రాగునీటి పైపులైన్ల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా దర్శనమిస్తున్నాయన్నారు.

ఏ వార్డుకు వెళ్లిన ప్రజలు మౌలిక వసతులు లేవని సమస్యలు దృష్టికొస్తున్నాయన్నారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించలేని పాలకులు వినుకొండను అభివృద్ధి చేస్తున్నామని అసత్య ప్రచారాలు చేయటం దుర్మార్గమన్నారు. టిడిపి హయాంలో తాము తెచ్చిన నిధులతో, ఎలక్షన్ కోడ్ తో నిలిచిపోయిన పనులను చేస్తూ అన్ని తామే చేసినట్టు ఎమ్మెల్యే ఊదర కొట్టడం హాస్యాస్పదమన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు క్లస్టర్ ఇంచార్జి సౌదాగర్ జానీ బాషా, రాష్ట్ర కార్యదర్శి షమీంఖాన్, పట్టణ పార్టీ అధ్యక్షులు ఆయుబ్ ఖాన్, యూనిట్ ఇన్చార్జి గంధం సుబ్బారావు, గంధం కోటి, కాలింగ్ రాజు, నక్కా రమణారావు, పటాన్ యూసఫ్, కామిశెట్టి కిషోర్,వార్డు ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ, రాజేంద్ర నాయక్, రమణయ్య, పువ్వాడ కష్ణ, పొట్లపాడు సాయిబా, షేక్ కాజా, మౌలాలి, అశోక్, తూమాటి కాశి ఇంకా పలువురు టీడీపీ/జనసేన నాయకులు పాల్గొన్నారు.

వినుకొండలోని 29వ వార్డులో సమస్యలను తెలుసుకుంటున్న జివి ఆంజనేయులు

చిరుధాన్యాలతో పలు వ్యాధులకు అడ్డుకట్ట

డిపిఎం కె. అమల కుమారి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రోజు తినే ఆహారంలో చిరుధాన్యాలు చేర్చడం వలన బిపి, షుగర్, థైరాయిడ్ వంటి వ్యాధులకు అడ్డుకట్ట వేసి ఆరోగ్యంగా జీవించవచ్చని ప్రకృతి వ్యవసాయ విభాగం (ఎపిసిఎన్ఎఫ్)జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె.అమల కుమారి అన్నారు. పల్నాడు జిల్లాలో చిరుధాన్యాల సాగు పట్ల రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని రైతులను ప్రోత్సహిస్తున్నామన్నారు. చిరు దాన్యాల సాగు వలన భూసారం మెరుగుపడుతుందన్నారు. చిరుధాన్యాలు తినడం వల్ల పలు వ్యాధులు దూరం అవుతాయని చిరుధాన్యాల సాగుపై రైతులు ఆసక్తి చూపించాలని సూచించారు. 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల దినోత్సవ సంవత్సరంగా ప్రకటించారన్నారు. జిల్లాలోని ప్రతి ఆర్బీకేలో పరిధిలో రైతులు పండించే అవగాహన కల్పించాలని, రైతు భరోసా కార్యాలయ సిబ్బందికి వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.

విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-అమరావతి

అమరావతి గుడ్ షెఫర్డ్ సిస్టర్ కాన్వెంట్ ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని విద్యార్థులకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా సెయింట్ జోసెఫ్ హాస్పిటల్ వైద్యులు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచిత మందులను పంపిణీ చేశారు. ఆరోగ్యవంతంగా ఉండాలంటే ఆకుకూరలు కాయ గూరలు,పళ్ళు,పాలు సమయానికి ఆహారం తీసుకోవాలని వైద్యులు సూచించారు. అనంతరం సిస్టర్ విన్నర సి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని... ఆరోగ్యంగా ఉన్న వాళ్ళే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని.. ఆమె అన్నారు. కార్యక్రమంలో సిస్టర్ డియానా, సిస్టర్ గ్రేసీ, సిస్టర్ మారినా, కోఆర్డినేటర్ లక్ష్మణ పాల్గొన్నారు.

ప్రపంచ వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి-వినుకొండ

మండలంలోని నాగులవరంలోని చిమటా లీలావతి విజ్ఞాన వికాస కేంద్రం లో ప్రపంచ వికలాంగుల దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. వికలాంగుల పిల్లలకు ఆట,పాటల పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. కమిట్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోటేశ్వర రావు, దేవి, వికలాంగుల గ్రూప్ లీడర్ వెంకాయమ్మ, అంకిరెడ్డి, ప్రోగ్రాం మేనేజర్ ఉదయ్, ఓ.ఐ.ఏ ప్రాజెక్టు సుకన్య (సి ఆర్ పి) , సి ఎఫ్ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

మరోసారి విద్యుత్ చార్జీల బాదుడుకు సిద్ధం : సిపిఎం

ప్రజాశక్తి-తాడేపల్లి

ట్రూఅప్ ఛార్జీల పేరుతో ప్రభుత్వం మరోసారి వివిధ రకాల సర్ ఛార్జీల పేరుతో ప్రజలపై భారం వేయడానికి సిద్ధమైందని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు విమర్శించారు. తాడేపల్లి పట్టణ కమిటీ సమావేశం ఆదివారం కొట్టె కరుణాకరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఇప్పటికే ప్రజలపై మోయలేని భారాలు వేసిన రాష్ట్ర ప్రభుత్వం మరోసారి విద్యుత్ ఛార్జీలు పెంచడానికి సిద్ధమవ్వడం పట్ల ఆక్షేపించారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో స్మార్ట్ మీటర్లు పెట్టే యోచన కూడా చేస్తున్నారని మండిపడ్డారు. స్మార్ట్‌మీటర్లు వద్దని ప్రజలు రోడ్డు మీదకు వచ్చి నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే పెరిగిన నిత్యావసర సరుకుల ధరలతో సతమతమవుతున్న ప్రజలపై ప్రభుత్వం భారాలు వేయడం మానుకోవాలని సూచించారు. తాడేపల్లి ప్రాంతంలో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లను పునరుద్ధరించాలని కోరారు. మంగళగిరి నియోజకవర్గంలో పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఐదు వేల ఇళ్లు నియోజకవర్గంలో కమ్యూనిస్టుల పోరాటాల వల్ల దక్కించుకోగలిగారని చెప్పారు. తాడేపల్లిలోని పిడబ్ల్యుడి కరకట్ట, కెఎల్‌రావుకాలనీ, ఎమ్మెల రామయ్య కాలనీ, సుందరయ్య ప్రెస్ కాలనీ, అమరారెడ్డినగర్, సీతానగరం తదితర ప్రాంతాల్లో వేలాది ఇళ్లు వేయించిన చరిత్ర కూడా సిపిఎందని స్పష్టం చేశారు. సుందరయ్యనగర్‌లో అభ్యంతరం లేని స్థలాలన్నింటికీ ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని ఆరోపించారు. జిల్లా ఉన్నతాధికారి కూడా ఇటీవల తాము కలిసినప్పుడు అంగీకరించారని చెప్పారు. డ్రైనేజీ ఎక్కడికక్కడ నిలుపుదల కావడం వల్ల భుగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాడేపల్లి సిఎం ఇంటి సమీపంలో డబుల్ లైన్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, కార్యదర్శి వర్గ సభ్యులు దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, గాదె సుబ్బారెడ్డి, డివి భాస్కరరెడ్డి, వై.బర్నబస్, ఎం.శ్రీనివాసరెడ్డి, పి.గిరిజ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పాశం రామారావు

జిఎంసిలో మిచౌంగ్ తుపాను కంట్రోల్ రూమ్

ప్రజాశక్తి-గుంటూరు

మిచౌంగ్ తుపాను నేపథ్యంలో ప్రజలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు నగర కమిషనర్ కీర్తి చేకూరి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఏదైనా సమస్యలు ఉంటే 0863-2345103 నంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయవచ్చున్నారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా నీటినీ బెయిల్ అవుట్ చేయటానికి ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని ఆదేశించారు. ఎక్కడైనా చెట్ల కొమ్మలు విరిగినా తొలగించటానికి పార్క్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఎడిహెచ్‌ని ఆదేశించారు. మంచినీటి సరఫరాలో అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయాలని, విద్యుత్ అంతరాయం వస్తే జనరేటర్లు ఏర్పాటు చేయాలన్నారు. సచివాలయాలు కార్యదర్శులు, అధికారులు అప్రమత్తంగా, అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

నేడు ఎన్నికల ఫలితాలపై విశ్లేషణ సభ

ప్రజాశక్తి-గుంటూరు

తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై అవగాహన సంస్థ డిసెంబర్ 4వ తేదీ ఉదయం 10:30 గంటలకు అరండల్ పేట 15/1లోని అవగాహన కార్యాలయంలో విశ్లేషణ సభ నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విశ్లేషణ సభలో ప్రధాన వక్తగా ప్రముఖ విశ్లేషకులు ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు పాల్గొంటారు. అలాగే రాజ్యాంగ చర్చావేదిక కార్యదర్శి అవధానుల హరి, విశ్రాంత చిన్న తరహా పరిశ్రమల సలహాదారు, విశ్లేషకులు మహాదేవ్ తదితరులు పాల్గొని ఐదు రాష్ట్రాల్లో వచ్చిన ఫలితాలను సమగ్రంగా విశ్లేషించి గెలుపు ఓటములకు కారణాలను తెలియజేస్తూ ఒక అవగాహన కలగ చేయడానికి ఈ సభ ఏర్పాటు చేసినట్లు వివరించారు. కావున ఆసక్తి ఉన్న అందరూ పాల్గొనాలని కోరారు.

కుమార్ రాజును సత్కరిస్తున్న కవులు, రచయితలు

కవి కుమార్ రాజుకు సత్కారం

ప్రజాశకి-గుంటూరు

గుంటూరు రూరల్, పొత్తూరులో సాహితీ కిరణం మాసపత్రిక పొత్తూరి సుబ్బారావు వియస్ఆర్‌యస్ సోమ యాజులు ఆధ్వర్యంలో పొత్తూరి అన్నపూర్ణమ్మ శత జయంతి సందర్భంగా గుంటూరు జిల్లా రచయితల సంఘం కార్యదర్శి, కవి, రచయిత బుర్రి కుమార్‌రాజుకు సత్కారం నిర్వహించారు. అమ్మపై కవితా గానం చేసిన కుమార్ రాజుకు ఘనంగా కవి సత్కారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు సోమేపల్లి వెంకట సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి యస్.యం.సుభాని, కవి మిత్రులు బండికల్లు జమదగ్ని, ప్రముఖ నాటక రచయిత, నటుడు విడదల సాంబశివరావు, సయ్యద్ జానీభాషా, జి.నాసరయ్య, పింగళి భాగ్యలక్ష్మి, తాటికోల పద్మావతి తదితరులు కుమార్ రాజుకు అభినందనలు తెలిపారు.

టీడీపీ,జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ :ఎంటిఎంసి పరిధి కుంచనపల్లిలో ఆదివారం రాత్రి టిడిపి తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, జనసేన పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన పార్టీల నాయకులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన సంయుక్తంగా ఎలా ముందుకు వెళ్లాలని దానిపై చర్చించు కున్నారు. కార్యక్రమంలో టీడీపీ తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, జనసేన తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు,కుంచనపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరావు, కుంచనపల్లి గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు మేకల రాజా, తాడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, తాడేపల్లి మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిలు లాల్ చంద్, గంజి రమేష్,టీడీపీ,జనసేన, పార్టీల నాయకులు సాదుచంద్ర శేఖర్, జంగాల సాంబశివరావు, బడే కోమలి,షేక్ కాలేషా,ెంటపల్లి రాజేష్, బొర్రా కృష్ణావందన తదితరులు పాల్గొన్నారు.

రోగులను కాపాడటంలో జనరల్ మెడిసిన్ వైద్యుల పాత్ర కీలకం

జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రోగుల ప్రాణాలను కాపాడటం లో జనరల్ మెడిసిన్ వైద్యుల పాత్ర ఎంతో కీలకమని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. గుంటూరు ప్రభుత్వ మెడికల్ కళాశాల లో ఆదివారం జనరల్ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో రోగులకు వైద్యం అందించే విషయం లో ఏది చేయాలి.. ఏది చేయకూడదు అనే అంశం పై జరిగిన నిరంతర వైద్య విద్యా కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. ఈ సందర్బంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ జనరల్ మెడిసిన్ విభాగానికి 25 పీజీ సీట్లు రావడం గొప్ప విషయమన్నారు. జనరల్ మెడిసిన్ విభాగం వైద్య రంగంలో నూతన పోకడలకు వెళ్లుతుందన్నారు. ఒక రోగిని సమగ్రంగా పరీక్ష చేసే విభాగం కేవలం జనరల్ మెడిసిన్ కె ఉందని ఆయన అన్నారు. వైద్యం అనేక రకాలుగా విడిపోయింది. న్యూరాలజీ, నెఫ్రాలజీ, కార్డియాలజీ విభాగలుగా విడిపోయాయని ఆయన గుర్తు చేశారు. అలా విడిపోవడం వల్ల సమగ్ర వైద్యం లోపిస్తోం దన్నారు. అవయవ వ్యవస్థ లో సమగ్రంగా చూసేది జనరల్ మెడిసిన్ అన్నారు. జనరల్ మెడిసిన్ లో ఉండటం వల్ల మంచి వైద్యులుగా రాణించవచ్చని ఆయన చెప్పారు. కొంతమంది సూపర్ స్పెషలిటీ అంటు వేరే విభాగలకు వెళ్లుతున్నారని ఆయన చెప్పారు. వైద్యులందరు అప్రాన్ ధరించాలని ఆయన సూచించారు. జనరల్ మెడిసిన్ హెచ్ ఓ డి డాక్టర్ శైలజ, సిద్దార్థ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కంచర్ల సుధాకర్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీధర్, డాక్టర్ నారాయణ రావు, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ సావిత్రి, పాల్గొన్నారు.

పలుచోట్ల క్రిస్మస్ వేడుకలు ప్రారంభం

ప్రజాశక్తి-పెదకాకాని రూరల్

పెదకాకాని లో లూథర్ గిరి కాలనీలో క్రిస్మస్ ప్రారంభ వేడుకలను ఆదివారం పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పి టిసి సభ్యురాలు గోళ్ళ జ్యోతి, పెదకాకాని గ్రామ సర్పంచ్ గోళ్ళ. స్వరూప రాణ, ఎంపీపీ తొల్లిమిల్లి శ్రీనివాసరావు, పొన్నూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఉదయ శంకర్, పెదకాకాని మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు చాగంటి మురళీ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెదకాకానిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలారి రోశయ్య

ప్రజాశక్తి - తెనాలి రూరల్

వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు, మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు సుద్దపల్లి నాగరాజు ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన క్రిస్మస్ స్టార్‌ను హార్వెస్ట్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ కత్తెర డేవిడ్ యశ్వంత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ 21 సంవత్సరాలుగా సుద్ధపల్లి నాగరాజు క్రిస్మస్ వేడుకలు నిర్వహించి, పేదలను ఆదుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని ఆకాంక్షించారు. నాగరాజు మాట్లాడుతూ అందరి సహకారంతో గత 21 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వైసిపి తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ కుటుంబాన్ని ఆదర్శంగా తీసుకుని తాను సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో మైలా భాను ప్రసాద్, బూరెల దుర్గాప్రసాద్, కొమ్ము రాయల్, అత్తోట చంటి, శ్యాము, బోసు బాబు, మేకల సురేష్, ఆనే రవీంద్ర పాల్గొన్నారు.

తెనాలిలో

మురుగు కాల్వల్లో వ్యర్థాలు తొలగింపు

ప్రజాశకి్త- తెనాలి

పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక కోరారు. స్థానిక బోస్ రోడ్డులోని చిట్టి ఆంజనేయ స్వామి గుడి సమీపంలో మురుగు కాలువలలో వ్యర్థాలను పారిశుధ్య కార్మికులు తొలగించారు. చైర్ పర్సన్ ఆ ప్రాంతంలో పర్యటించి పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. వాటర్ బాటిల్స్, ప్లాస్టిక్ కవర్స్ తదితర వ్యర్థాలు కాలువలలో ఉండటాన్ని ఆమె గుర్తించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలతోపాటు వ్యాపారులు కూడా పారిశుధ్యం మెరుగుకు సహకరించాలని, వ్యర్థాలను కాలువలో వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తడి చెత్తను, పొడి చెత్తను వేరు చేసి చెత్త సేకరణ వాహనాలలో కార్మికులకు అందించాలన్నారు. కాలువల్లో మురుగు నిలిచిపోతే దోమలతో పాటు దుర్గంధం ఇతర సమస్యలు తలెత్తుతాయన్నారు. కార్యక్రమంలో నాయకులు తాడిబోయిన రమేష్ , కౌన్సిలర్ తోట రఘురాం, శానిటరి ఇనస్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు పాల్గొన్నారు.

ఆయుర్వేదంతో రోగనిరోధక వ్యవస్థ మెరుగుదల

ప్రజాశక్తి-గుంటూరు

:ఆయుర్వేదం వంటి సశాస్త్రీయ సంప్రదాయ వైద్య విధానాలు వ్యాధిని నివారించటంతో పాటు రోగనిరోధక వ్యవస్థను పెంచటానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని డాక్టర్ నల్లబోతు మురళీచంద్ అన్నారు. ఆదివారం అరండల్‌పేటలోని అవగాహన కార్యాలయంలో ఆయుర్వేదం, నేచురోపతి వైద్య విధానంపై సభ నిర్వహించారు. ఈ ఆరోగ్య సభలో వైద్యులు, ఆయుర్వేద ప్రచారకులు డాక్టర్ మురళీచంద్ మాట్లాడుతూ వేల చరిత్ర కలిగిన ఆయుర్వేదం వంటి సశాస్త్రీయ సంప్రదాయ వైద్య విధానాలు ఇప్పటికీ వన్నె తగ్గక ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నాయని చెప్పారు. ఆంధ్ర గోపుష్ట వ్యవస్థాపకులు సురభి రవికుమార్ నేచురోపతి గురించి మాట్లాడుతూ శరీరం సహజ సిద్దంగా రోగాలను పరిష్కరిం చుకోగల శక్తిని కలిగి ఉంటుందని, మంచి ఆహారం, వ్యాయామం, యోగా, పరిశుభ్రత, నిద్రతో ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించాలన్నారు. సభలో శంకర్‌రెడ్డి, డాక్టర్ రాఘవి, కొండా శివరామిరెడ్డి తదితరులు ప్రసంగించారు.

మాట్లాడుతున్న డాక్టర్ మురళీచంద్

నేడు కలెక్టర్ స్పందన రద్దు

ప్రజాశక్తి-గుంటూరు : మిచౌంగ్ తుపాను కారణంగా సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించాల్సిన స్పందన కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ యం.వేణుగోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు ఈవిషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

ఎంఎ కె దత్తు చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న నాయకులు



ఉపాధ్యాయ ఉద్యమ నేత దత్తు మృతికి యుటిఎఫ్ నివాళి

ప్రజాశక్తి-గుంటూరు

యుటిఎఫ్ గుంటూరు జిల్లా పూర్వ అధ్యక్షులు, ఎంఎకె దత్తు మృతికి యుటిఎఫ్ జిల్లా సంతాపం తెలిపింది. ఈమేరకు ఆదివారం స్థానిక బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో దత్తు చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, యం.కళాధర్ మాట్లాడుతూ దత్తు జిల్లా అధ్యక్షునిగా, తర్వాత రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారని, అటు పాత తరానికి, కొత్త తరానికి వారధిగా ఉన్నారని తెలిపారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం హైదరాబాద్, యశోద హాస్పిటల్‌లో తుది శ్వాస విడిచారని తెలిపారు. దత్తు చివరి కోరిక మేరకు ఆయన భౌతిక ఖాయాన్ని వైద్య విద్యార్థుల అవగాహన పరీక్షలకు ప్రభుత్వ మెడికల్ కాలేజీకి కుటుంబ సభ్యులు అప్పగించారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా సీనియర్ నాయకులు హైదరాబాద్ వెళ్లి దత్తు భౌతిక ఖాయానికి నివాళి అర్పించారు. దత్తు ఉద్యమ నేతగానే కాకుండా, మంచి ఉపాధ్యాడిగా కూడా ప్రజల ఆదరాభి మానాలు చూరగొన్నారు. అమరావతిలోని రామకృష్ణ హిందూ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయునిగా, ప్రధానోపాధ్యాయుడిగా విశిష్ట సేవలు అందించారు. దత్తు మరణం ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు.

ఎంఎకె దత్తు మృతికి సిపిఎం సంతాపం

ప్రజాశక్తి-గుంటూరు : యుటియఫ్ సీనియర్ నాయకులు, సిపిఎం కార్యకర్త ఎం.ఎ.కె.దత్తు మృతికి సిపిఎం జిల్లా కమిటి సంతాపం తెలిపింది. ఈ మేరకు ఆదివారం పార్టీ జిల్లా కార్యదర్శి పాశం రామారావు ఒక ప్రకటన విడుదల చేశారు. దత్తు అమరావతిలోని శ్రీరామకృష్ణ హిందూ హైస్కూల్‌లో లెక్కలు బోధించే ఉపాధ్యాయునిగా, ప్రధానోపాధ్యాయునిగా పని చేశారని, ఉపాధ్యాయ రంగం జిల్లా నాయకునిగా, ఉమ్మడి రాష్ట్ర నాయకునిగా సుదీర్ఘకాలం పని చేశారని తెలిపారు. అమరావతిలో 1983 ఎస్ఎఫ్ఐ ప్రారంభ దినాలలో హైస్కూల్ నుండే ఉద్యమానికి అంకురార్పణ జరిగిందన్నారు. పార్టీ, ప్రజాసంఘాల కార్యక్రమాలను నిరంతరం ప్రోత్సహించే వారని , జిల్లా యుటిఎఫ్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని, తన కుటుంబ సభ్యులను సైతం ఉద్యమంలోకి తీసుకువచ్చారన్నారు. పదవీ విరమణ అనంతరం హైదరాబాద్‌కు వెళ్ళి రాష్ట్ర కేంద్రం నుండి కీలక బాధ్యతలు నిర్వహించారని, ఆయన మృతి ఉద్యమానికి తీరని లోటని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. అమరావతి సిపిఎం నాయకులు బి సూరిబాబు, అమరావతి శ్రీరామకృష్ణా హిందూ హైస్కూల్ మాజీ హెచ్‌ఎం కొల్లి లక్ష్మీనారాయణ, మాజేటి సీతారామాంజ నేయులు తదితరులు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు.

వైకల్యం శరీరానికే... మనస్సుకు కాదు

అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో జెసి రాజకుమారి

పరుగు పందెంలో పాల్గొన్న విద్యార్థులు

ప్రజాశక్తి-గుంటూరు

వైకల్యం ఏదైనా కూడా శరీరానికే కానీ, మనసుకు కాదని, ఏదైనా సాధించగలమనే దృఢసంకల్పం కలిగి అందరికీ స్ఫూర్తినిస్తున్న దివ్యాంగులకు చేయుతనిచ్చి, ఆసరాగా నిలిచి గౌరవిద్దామని సంయుక్త కలెక్టర్ జి.రాజ కుమారి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎన్.టీ.ఆర్ స్టేడియంలో నిర్వహించిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకల్లో సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల, సీనియర్ సిటీజన్స్ సహాయ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జేసీ రాజకుమారి మాట్లాడుతూ దివ్యాంగులు తోటి వారికి సహాయపడాలనే ఆలోచన, అందరూ కలసి వుండడం చాలా సంతోషం కలిగిస్తుందన్నారు. మేము ఎవరికీ తీసిపోమని మాకు మేమే సాటి అన్నట్టుగా మార్చ్ ఫాస్ట్ చాలా చక్కగా నిర్వహించారని, వైకల్యం అడ్డురాకూడదని నా కాళ్ళ మీద నేను నిలబడి సాధించాలనే ధైర్యం దివ్యాంగులకు వుండాలన్నారు. జిల్లాలో విభిన్న ప్రతిభావం తుల బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని, విపరీతమైన పోటీ ఏర్పడిందని, అర్హులైన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి పది చొప్పున రూ.65 లక్షల విలువ చేసే 70 మూడు చక్రాల స్కూటర్లను పంపిణీ చేయడం జరిగిందని, మరికొన్ని ప్రభుత్వాన్ని అడిగి వున్నామని, ప్రభుత్వం నుండి వచ్చిన తరువాత జాబితాలో వున్నవారికి అందిస్తామని తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం రూ.5లక్షల వరకు 0.5 శాతం వడ్డీతో రుణం అందిస్తున్నామని, ఇద్దరు ఉద్యోగులు ష్యూరిటీ ఇవ్వాల్సి వుంటుందని, అందువలన దీనిని ఎవరు ఉపయోగించు కోవడం లేదన్నారు. ఎవరైనా చిరు వ్యాపారం , ఇంటిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను , టెంట్ హౌస్ ఏర్పాటు చేసుకుంటే జిల్లా యంత్రాంగమే ఉద్యోగితో ష్యూరిటీ ఇప్పించి

మాట్లాడుతున్న జెసి రాజకుమారి

లోన్ ఏర్పాటు చేయించడం జరుగుతుందని, దీనిని ఉపయోగించుకోవాలని కోరారు. అలాగే సమగ్ర శిక్షలో 17 భవిత సెంటర్లు ఉన్నాయని, వాటి లోని ఖాళీలను భర్తీ చేయడం జరిగిందన్నారు. ఈ సెంటర్లను స్కూల్స్‌కు దగ్గరలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఫిజియో థెరఫీ చేయించుకోవచ్చన్నారు. విభిన్న ప్రతిభావంతు లను అన్ని విధాల ఆదుకోవడంలో ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని , విద్యా, వైద్యం, సంక్షేమం , ఉపాధి కల్పించేందుకు అనేక చర్యలు చేపట్టిందన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా మాట్లాడుతూ విభిన్న ప్రతిభా వంతులను ఇంత చక్కగా తీర్చిదిద్దిన వారి తల్లి తండ్రులు, టీచర్లకు ధన్యవాదాలు తెలిపారు. అన్నీ బాగున్నా కొందరికంటే వీరు చదువు, డ్రాయింగ్, స్పోర్ట్స్ తదితర అంశాలలో ఎంతో ప్రతిభ కలిగి ఉన్నారని, వీరు నేర్చుకునే అంశాల్లో అభివృద్ధిలోకి రావాలని సూచించారు. రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల, సీనియర్ సిటీజన్స్ సహాయ కార్పొరేషన్ చైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్ మాట్లాడుతూ దివ్యాంగ నిరుద్యోగ యువత వాళ్ళ కాళ్ళమీద వారు నిలబడడానికి పారదర్శకంగా, అవినీతి రహితంగా ట్రై స్కూటర్లు అందజేయడం జరిగిందన్నారు. జిల్లా విభిన్న ప్రతిభావంతులు , హిజ్రాలు, వయోవద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సువార్త మాట్లాడుతూ జిల్లాలో 24,988 మందికి పెన్షన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. చదువుకునే పిల్లలకు రూ. పది లక్షల విలువ చేసే ల్యాప్ టాప్‌లు, టచ్ ఫోన్, ట్రై సైకిల్స్, వీల్ చైర్లు, హియరింగ్ హెడ్స్ అందజేయడం జరిగింద న్నారు. తొలుత దివ్యాంగులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం దివ్యాంగ బాలబాలికల పోటీలను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016 పై రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ కె.స్వాతి, సమగ్ర శిక్ష ఏపిడి విజయలక్ష్మి, నగర డిప్యూటీ మేయర్ సజీలా పాల్గొన్నారు.

సురక్ష సేవలు కొనసాగుతాయి

క్యాంపులకు వచ్చిన వారికి చికిత్సలపై పర్యవేక్షణ

పిహెచ్‌సిల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి ప్రతినిధితో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రావణ్‌బాబు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జగనన్న సురక్ష క్యాంపులకు హాజరు అయిన రోగులకు తరువాత చికిత్సలను కొనసాగిస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రావణ్‌బాబు తెలిపారు. సురక్ష క్యాంపులకు హాజరు అయిన వారికి నిర్వహించిన పరీక్షల్లో నిర్ధారణ అయిన రోగాలకు తదుపరి సంబంధిత జిల్లా, జనరల్ ఆస్పత్రుల్లో చికిత్సలు చేస్తారని తెలిపారు. వీరికి ఉచిత మందులు కూడా అందిస్తారని చెప్పారు. ప్రజాశక్తి ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలు తెలియజేశారు.

క్యాంపులకు ఎంత మంది హాజరు అయ్యారు?

జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 211, పట్టణ ప్రాంతాల్లో 224 క్యాంపులు నిర్వహించాం. మొత్తం 1,93,179 మంది ప్రజలు హాజరు అయ్యారు. వీరిలో 1,53,127 మందికి పరీక్షలు నిర్వహించాం. వీరికి తగిన మందులను అందించాం. అలాగే వ్యాధి తీవ్రతలు ఎక్కువగా ఉన్న 4600 మందిని .ఇతర ఆస్పత్రులకు పంపాం. అలాగే 6,29,212 గృహాలను ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు సందర్శించి వారికి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నాం.

పరీక్షలలో వచ్చిన నివేదికలు?

మొత్తం 5,41,505 మందికి షుగర్, 6,57,488 మందికి బిపి పరీక్షలు చేశాం. ఇతర పరీక్షలు 7,63,235

మందికి నిర్వహించాం. మొత్తం 19,62,228మందికి పరీక్షలు నిర్వహించారు. వీరిలో కొత్తగా హైపర్ టెన్షన్ కేసులు 8378మందికి, 5097 మందికి కొత్తగా షుగర్ సమస్యలు ఉన్నట్టు గుర్తించి వారికి మందులు ఇచ్చాం. ఇప్పటికే కొనసాగుతున్న ఫ్యామిలీ ఫిజిషియన్ విధానం ద్వారా 48,814 మందికి షుగర్, 61,222 మందికి హైపర్‌టెన్షన్ ఉన్నట్టు నిర్ధారణ అయింది. వీరికి ఆయా ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్సలు కొనసాగిస్తాం. ఎప్పటి కప్పుడు మందులు అందిస్తాం. కేవలం షుగర్, బిపి కాకుండా ఇతర వ్యాధులతో చిక్సిత్సల కోసం 2350 మందిని జనరల్ ఆస్పత్రులకు పంపాం.

హైపర్ టెన్షన్ కేసులు పెరగడానికి కారణం?

జీవన విధానంలో మార్పులు, మానసిక ఒత్తిడి, అధిక రక్తపోటు, స్మోకింగ్, ఆల్కహాలు, శారీరక శ్రమ లేకపోవడం, పని వత్తిడి తదితర కారణాల వల్ల రావచ్చు. వ్యాయామం, వాకింగ్ చేయడం ద్వారా చాలా వరకు తగ్గవచ్చు.

జిల్లాలో కొత్త పిహెచ్‌సిలు ఎన్ని ఏర్పాటు కానున్నాయి?

మందడం, నిడుముక్కల, వేజండ్ల, ఫిరంగిపురం ప్రాంతాలకు మంజూరు అయ్యాయి. ఆయా పిహెచ్‌సిలకు వైద్యులను కేటాయించారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 31 పిహెచ్‌సిలు, 49 అర్బన్ హెల్త్ సెంటర్లు ఉన్నాయి. మందడం పిహెచ్‌సిని సిఆర్‌డిఏ వారు చేపడతారు. మిగిలిన వాటిని వైద్య ఆరోగ్యశాఖ చేపడుతుంది. వీటిలో ఆరుపడకలు ఉంటాయి.

పిహెచ్‌సిల అభివృద్ధికి చర్యలు?

ప్రస్తుతం ఉన్న పిహెచ్‌సిలకు అదనంగా బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్స్ మూడు ఏర్పాటు చేస్తున్నాం. దుగ్గిరాల, కాకుమాను, నుదురుపాడులో ఒక్కో యూనిట్‌కు రూ.50 లక్షలతో వీటిని నిర్మిస్తున్నాం. వీటిల్లో ఆరు పడకలను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు మరో 12 పిహెచ్‌సిలను కూడా ఆరు పడకల ఆస్పత్రులుగా అభివృద్ధి చేస్తున్నాం. మున్నంగి, సంగం జాగర్లమూడి, కొలకలూరు, మేడికొండూరు, పొన్నేకల్లు, గొట్టిపాడు, పాంద్రపాడు, వట్టిచెరకూరు, మన్నవ, పెదకాకాని, చేబ్రోలు, తాడేపల్లి, ఈమని తదితర పిహెచ్‌సిలలో ఆరు పడకలను ఏర్పాటు చేయనున్నాం.

ఆరోగ్యశ్రీ యాప్‌ను మొబైల్‌లో డౌన్‌లోడ్ వల్ల ప్రయోజనం?

ఆరోగ్యశ్రీ ద్వారా ఏ సమస్యకు ఏ ఆస్పత్రిలో చికిత్స అందుతుందో తెలియజేస్తాం. వీటి ద్వారా అత్యవసరంగా ఆస్పత్రులకు వెళ్లాల్సిన వారికి సంబంధిత ఆస్పత్రికి వెంటనే చేరుకునే అవకాశం ఉంటుంది. ఏయే వ్యాధులు ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా చికిత్సలు చేస్తారో కూడా ఇందులో సమాచారం ఇస్తారు. అందువల్ల ఆశావర్కర్లు ఇంటింటికి వెళ్లి ఒక ఇంట్లో ఎవరికి స్మార్టు ఫోన్ ఉంటే వారికి యాప్ డౌన్‌లోడ్ చేయిస్తున్నారు. జిల్లా మొత్తం ప్రతి ఇంటిలో ఒకరు తప్పనిసరిగా యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలి. ఆరోగ్య శ్రీ ద్వారా ప్రస్తుతం 3257 రోగాలకు చికిత్సలు ఉచితంగా అందిస్తారు. ఆరోగ్య శ్రీ ఉన్నా డబ్బులు అడిగిన ఆస్పత్రులపై ఫిర్యాదులు చేస్తే తగిన చర్యలు తీసుకుంటాం.